



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :473 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ బుధవారం17 డిసెంబర్ 2025


# కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధికార మదంతో వ్యవహరిస్తున్నారు:



రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అధికార మదంతో, పెత్తందారీ ధోరణితో వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ నేతల సొంత ఆస్తి కాదని, అవి ప్రజల సొమ్ము అని ఆయన స్పష్టం చేశారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో ఖానాపూర్, షాద్‌నగర్ నియోజకవర్గాలకు చెందిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభలో కేటీఆర్ మాట్లాడారు. “కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజలను, ప్రజాప్రతినిధులను చంపేస్తామంటూ బెదిరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ఇందిరమ్మ ఇళ్లు, అభివృద్ధి నిధులు కాంగ్రెస్ నేతల జాగీరు కాదు. లబ్ధిదారులను ఎంపిక చేసే అధికారం రాజ్యాంగం ప్రకారం గ్రామసభలకు, సర్పంచ్‌లకే ఉంటుంది” అని కేటీఆర్ తేల్చి చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఆర్థిక దుస్థితిని ఎద్దేవా చేసిన కేటీఆర్, కొందరు ఎమ్మెల్యేలు నిధుల కోసం ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాస్తున్నారని, మరికొందరు బహిరంగంగానే నిధుల కోసం వేడుకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్యేలకే నిధులు లేనప్పుడు, గ్రామాలకు నిధులు మంజూరు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రూ. 3,500 కోట్లు పొందేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీసీ రిజర్వేషన్లను 24 శాతం నుంచి 17 శాతానికి తగ్గించి బీసీలను మోసం చేశారని ఆరోపించారు. చట్ట ప్రకారం ఈ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే చెందాలని, దానిని అడ్డుకునే అధికారం ఎవరికీ లేదని తెలిపారు. రైతుల సమస్యలపైనా కేటీఆర్ స్పందించారు. కేసీఆర్ హయాంలో ఇంటి వద్దకే రైతుబంధు, ఎరువులు వచ్చేవని, ఇప్పుడు బస్తా యూరియా కోసం రైతులు రోడ్లపై కొట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. యూరియా కోసం ఏర్పడుతున్న పొడవైన క్యూలను దాచేందుకే ముఖ్యమంత్రి ‘యూరియా యాప్’ అనే డ్రామాకు తెరలేపారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు, రెండున్నరేళ్లలో కూలిపోవడం ఖాయమని, సర్పంచులు తమ పదవీకాలంలో చివరి రెండేళ్లు కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.



## వక్ఫ్ భూముల పరిరక్షణే లక్ష్యం..

### ‘ఉమ్మీద్ పోర్టల్’పై మంత్రి అజారుద్దీన్ అప్ డేట్

**-తెలంగాణలో వక్ఫ్ భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్న అజారుద్దీన్**

**-ఉమ్మీద్ పోర్టల్ ఏర్పాటులో సాంకేతిక సమస్యలు తలెత్తాయని వెల్లడి**

**-మైనార్టీల బడ్జెట్ పెంచేందుకు కృషి చేస్తామన్న మంత్రి**

తెలంగాణలో వక్ఫ్ భూముల పరిరక్షణపై తమ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ స్పష్టం చేశారు. భూముల వివరాలను డిజిటలైజ్ చేసేందుకు ప్రత్యేకంగా ‘ఉమ్మీద్ పోర్టల్’ ఏర్పాటు చేస్తున్నామని, అయితే గత 10 రోజులుగా సాంకేతిక సమస్యలు తలెత్తాయని తెలిపారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వివరాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 63,180 ఎకరాల వక్ఫ్ ఆస్తులు ఉండగా, ఇప్పటివరకు కేవలం 16,700 ఎకరాల వివరాలను మాత్రమే పోర్టల్‌లో నమోదు చేశారని మంత్రి వెల్లడించారు. ఇంకా 46 వేల ఎకరాలకు పైగా భూముల వివరాలు నమోదు కావాల్సి ఉందన్నారు. తప్పుడు పత్రాలతో భూములను అప్‌లోడ్ చేస్తే వాటిని తిరస్కరిస్తామని హెచ్చరించారు. పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు, యాప్ సరిగా పనిచేయకపోవడం వల్ల భూముల నమోదుకు మరింత సమయం ఇవ్వాలని కోరుతూ ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్లు వివరించారు.

ఇటీవల గురుకులాల్లో జరిగిన ఫుడ్ పాయిజనింగ్ ఘటనలను మంత్రి దురదృష్టకరమని అభివర్ణించారు. ఈ ఘటనలపై విచారణకు ఆదేశించామని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా విద్యార్థులకు భోజనం అందించడానికి 30 నిమిషాల ముందే అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. రాబోయే బడ్జెట్‌లో మైనార్టీల కోసం నిధులు పెంచేందుకు కృషి చేస్తున్నామని, గురుకులాల్లో కేవలం 40 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని అజారుద్దీన్ పేర్కొన్నారు.

## తెలంగాణ ఇంటర్ విద్యార్థులకు అలర్ట్..

### సెకండియర్ పరీక్ష తేదీలో మార్పు

మిగతా పరీక్షలన్నీ షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని వెల్లడి

తెలంగాణలో ఇంటర్ సెకండియర్ పరీక్షలకు సంబంధించి ఒక తేదీలో మార్పులు చేస్తూ ఇంటర్ బోర్డు ఓ ప్రకటన విడుదల చేసింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. మార్చి 3న జరగాల్సిన పరీక్షను మార్చి 4న నిర్వహించనున్నట్లు పేర్కొంది. హోలీ పండుగ సందర్భంగా ఈ మార్పులు చేసినట్లు వివరించింది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఒకట్రెండు రోజుల్లో వెలువడనున్నట్లు అధికార వర్గాల సమాచారం. హోలీ పండుగ మార్చి 4న జరుగుతుందనే ఉద్దేశంతో ఇంటర్ బోర్డు పరీక్షల షెడ్యూల్ ను రూపొందించింది. అయితే, ప్రభుత్వం తాజాగా రిలీజ్ చేసిన సాధారణ సెలవుల జాబితాలో మార్చి 3న హోలీ పండుగ సెలవు రోజుగా ప్రకటించింది. దీంతో ఆ రోజు జరగాల్సిన పరీక్షలను వాయిదా వేయాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. మిగతా పరీక్షలన్నీ షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని అధికారులు తెలిపారు.

## లీక్ వీరులకు కిషన్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్..

తెలంగాణ బీజేపీలో లీకుల వ్యవహారంపై కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ బీజేపీ ఎంపీలతో జరిపిన అంతర్గత సమావేశ వివరాలు మీడియాకు లీక్ కావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని ఎంపీలకు క్లాస్ తీసుకున్నారంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని, అది కేవలం తప్పుడు ప్రచారం మాత్రమేనని కొట్టిపారేశారు. గత గురువారం ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ ఎంపీలతో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. ఈ భేటీలో రాష్ట్ర పార్టీ పనితీరుపై ప్రధాని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారని, ప్రతిపక్ష పాత్ర పోషించడంలో విఫలమయ్యారని అసహనం వ్యక్తం చేశారని మీడియాలో కథనాలు వెలువడ్డాయి. సోషల్ మీడియాలో ఒవైసీ పార్టీ కన్నా వెనుకబడ్డారని ప్రధాని అన్నట్లు వార్తలు రావడం పార్టీలో కలకలం రేపింది. ఈ ప్రచారంపై కిషన్ రెడ్డి స్పందిస్తూ.. అవన్నీ నిరాధారమైన కథనాలని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఎలాంటి క్లాస్ తీసుకోలేదని, కేవలం పార్టీ బలోపేతానికి, సోషల్ మీడియాలో చురుగ్గా ఉండటానికి కొన్ని సలహాలు, సూచనలు మాత్రమే ఇచ్చారని స్పష్టం చేశారు. అంతర్గత సమావేశంలోని విషయాలను బయటకు లీక్ చేయడం కచ్చితంగా తప్పేనని అన్నారు. ఈ లీక్‌ల వెనుక ఉన్న ‘లీకు వీరులు’ ఎవరో తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఘటనతో తెలంగాణ కమలంలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయని, ఆ లీడర్లు ఎవరనే దానిపై పార్టీలో తీవ్ర చర్చ జరుగుతోంది.



## సంక్రాంతి సీజన్... రైళ్లన్నీ దాదాపు ఫుల్!



సంక్రాంతి పండుగకు స్వస్థలాలకు వెళ్లాలనుకునేవారికి రైల్వే శాఖ నుంచి నిరాశ తప్పలేదు. పండుగకు నెల రోజుల సమయం ఉండగానే ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే రైళ్లలో బెర్తులన్నీ నిండిపోయాయి. ప్రస్తుతం ఏ రైలులో రిజర్వేషన్ కోసం ప్రయత్నించినా భారీ వెయిటింగ్ లిస్ట్ కనిపిస్తోంది. కొన్ని రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ కూడా దాటిపోయి ‘రిగ్రెట్’ అని చూపిస్తుండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.

ఉద్యోగ, వ్యాపారాల హడావిడిలో ముందుగా టికెట్లు బుక్ చేసుకోలేకపోయిన వారు ఇప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విశాఖపట్నం, ఉత్తరాంధ్ర జిల్లాలకు వెళ్లే ప్రయాణికుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. దాదాపు 12 గంటల సుదూర ప్రయాణం కావడంతో ఎక్కువ మంది రైళ్లకు ప్రాధాన్యతనిస్తారు. అయితే రెండు నెలల క్రితమే సాధారణ, ప్రత్యేక రైళ్లలో రిజర్వేషన్లు పూర్తయినట్లు తెలుస్తోంది. ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి పునరావృతం అవుతుండటంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రైళ్లలో బెర్తులు దొరకని కారణంగా చాలామంది బస్సులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల వైపు చూడాల్సి వస్తోంది.

# యూరియా బ్లాక్ మార్కెట్‌కు చెక్..

### కొనుగోళ్ల కోసం ప్రత్యేక యాప్: మంత్రి తుమ్మల

రాష్ట్రంలో యూరియా కొనుగోళ్ల కోసం త్వరలోనే ఒక ప్రత్యేక మొబైల్ యాప్‌ను తీసుకురానున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. యూరియా అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు, పరిశ్రమలకు తరలిపోకుండా నేరుగా రైతులకే అందేలా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మీడియాతో ఈరోజు నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన ఈ కీలక విషయాలను పంచుకున్నారు. పత్తి అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన ‘కపాస్ కిసాన్’ యాప్ వంద శాతం విజయవంతమైందని, అదే స్ఫూర్తితో యూరియా యాప్‌ను రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ యాప్‌పై రైతు వేదికల ద్వారా రైతుల అభిప్రాయాలు సేకరించామని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని అన్నారు. స్లాట్ బుకింగ్ వంటి విషయాల్లో రైతులకు సహాయం అందించేందుకు రైతు వేదికల వద్ద ఏఈవోలు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. కొందరు కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అదే సమయంలో, పంటల సర్వే కోసం శాటిలైట్ టెక్నాలజీని వినియోగించేందుకు జర్మనీకి చెందిన ఒక సంస్థతో చర్చలు తుది దశలో ఉన్నాయని తుమ్మల తెలిపారు. ఈ ఒప్పందం ఖరారైతే, వాస్తవంగా పంట సాగు చేసిన భూమికే ‘రైతు భరోసా’ సహాయం అందించే అవకాశం ఉంటుందని చెప్పారు. కొండలు, గుట్టల వంటి సాగు చేయని భూములకు భరోసా నిలిపివేసి, ఆ నిధులను ఫసల్ బీమా యోజన వంటి పథకాలకు మళ్లిస్తే రైతులకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ అంశాలపై త్వరలో కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు





# యువతరం యూత్ ఆధ్వర్యంలో... ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామ బోర్డు ఏర్పాటు

అక్షర విజేత గజ్వేల్:
యువతరం యూత్ ఆధ్వర్యంలో ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామ పేరు బోర్డును మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యువతరం యూత్ నాయకులు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి గ్రామ పేరు సూచిక బోర్డు లేక ఈ గ్రామానికి కొత్తగా వచ్చే వాహనదారులు అధికారులు పండుగలకు వచ్చే చుట్టాలు ఈ గ్రామం పేరు తెలియక అయోమయానికి గురవుతున్నారు. వెళ్లే దారిలో ఎవరైనా కనిపిస్తే పల్లెపహాడ్ గ్రామ ఎక్కడుంది అని అడగడం జరుగుతుంది అన్నారు. విషయం తెలుసుకున్న యువతరం యూత్ నాయకులు వెంటనే ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామ సూచిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలు యువతరం యూత్ నాయకులను అభినందించారు.ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యువతరం యూత్ అధ్యక్షులు నరేష్,ఉపాధ్యక్షులు నాగరాజు,ప్రధాన కార్యదర్శి నర్సింలు,సలహాదారులు బాబు, జాయింట్ సెక్రెటరీ స్వామి, ఎగ్జిక్యూటివ్ నెంబర్ శేఖర్,శేఖర్, శ్రీకాంత్,సభ్యులు బాబు,అనిల్, యాదయ్య,కరుణాకర్,సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ ర్యాలీలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు లేదా బహిరంగ సభలకు అనుమతులు లేవు.

## -ఇబ్రహీంపట్నం ఎస్.హెచ్.ఓ మహేందర్ రెడ్డి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు ఎలాంటి విజయ ర్యాలీలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు లేదా బహిరంగ సభలు నిర్వహించకూడదని ఇబ్రాహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ శాఖ తెలిపింది.
ఇబ్రహీంపట్నం ఎస్.హెచ్.ఓ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజాశాంతి భద్రతలు, చట్టవ్యవస్థ పరిరక్షణ దృష్ట్యా, పోలీస్ శాఖ అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించడం చట్ట విరుద్ధం అన్నారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అందువల్ల గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సభ్యులు అందరూ పోలీస్ శాఖకు సహకరించి, శాంతియుతంగా ప్రవర్తిస్తూ, అమలలో ఉన్న ఎన్నికల నిబంధనలు, పోలీస్ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని కోరడమైనది. ఈ ఆదేశాలు తక్షణమే అమలులో కి వస్తాయి అని తెలిపారు.

# పొనుకంటి లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో ప్రారంభమైన ధనుర్మాస ప్రత్యేక పూజలు...



అక్షరవిజేత మామడ: మండలం లోని పొన్కల్ గ్రామ మహాలక్ష్మి గోధా సమేత వెంకటేశ్వరాలయం లో మంగళవారం నుండి ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు మొదలయ్యాయి.ఆలయ అర్చక స్వాములుమరింగంటి రామరాంద్రచార్యులు తెలిపారు.వారు మాట్లాడుతూ ఇది ఒక ప్రత్యేకమైన నెల మార్గశిర మాసంలో పదిహేను రోజులు, పుష్య మానం లో పదిహేను రోజులు కలిసి ప్రత్యేకంగా నెల పట్టుకుంటాము, అదే దక్షిణాయనానికి చివర, ఉత్తరాయణం ప్రారంభానికి మధ్య ఉండే ధనుర్మాసం, సూర్యుడు ధనస్సు నుంచి మకర రాశిలోకి ప్రవేశించే వరకు అంటే భోగి వరకు ధనుర్మాసం కొనసాగుతుంది. ప్రతిరోజూ ఉదయం 05:30 నిమిషములకు తిరుప్పావై సేవాకాలం30-12-2025 వైకుంఠ ఏకాదశి, ఉదయం 5 గంటలకు



ఉత్తరద్వార దర్శనం, ప్రత్యేక పూజలు 11-01-2026 కూడారై మహెూత్సవం,
14-01-2026 గోదా కళ్యాణం తో ధనుర్మాస ఉత్సవ పరిసమాప్తి జరుగుతుందని వివరించారు. ఆలయ కమిటీ చైర్మన్ చిట్యాల రాజారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకమైన ఈ ధనుర్మాసం సందర్భంగా భక్తులు, మహిళామణులు మంగళహారతులతో ఆలయమునకు విశేష సంఖ్యలో విచ్చేసి స్వామి వారి సేవలో పాల్గొని కలియుగ దైవం అయిన శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి వారి కరుణా కృపాకటాక్షలకు పాత్రులు కాగలరని వివరించారు.



# ఎన్నికల్లో గెలుపొందిన డీలర్ మిత్రులకు సన్మానం



అక్షరవిజేత మామడ:మండలం లోని రాయదారి గ్రామం లో ఇటీవల జరిగిన తొలివిడత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందిన రేషన్ డీలర్ బంక తిరుపతి,జయరాం తండా నుండి సర్పంచ్ గా ఎన్నికైన జాదవ్ కైలాష్ గాయద్ పెల్లి గ్రామ నుండి వార్డు సభ్యుని గా గెలుపొందిన మరో రేషన్ డీలర్ గాయద్ పల్లి జాదవ్ జవహర్ ఇరువురినీ మండలంలోని సాటి డీలర్ మిత్రులు మంగళవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా రేషన్ డీలర్ల ప్రధాన కార్యదర్శి షేక్ మౌలానా మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా తోటి డీలర్ మిత్రులు ప్రజాపంపిణీ వ్యవస్థలో సేవలు అందించి ఇపుడు ఎన్నికల్లో గెలుపొంది రాజకీయాల్లోకి రావడం హర్షించదగ్గ విషయం అని ఇందుకుగాను ప్రజలకు సేవలందించడానికి ప్రజాపంపిణీ వ్యవస్థ ఒక చక్కని వేదిక గా ఉపయోగపడి రాజకీయాల్లో నాయకులుగా మరింత సేవ అందించడానికి దోహదపడిందని వివరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో రేషన్ డీలర్లు మౌలానా,రామాగౌడ్, చిన్నయ్య , రాజారెడ్డి,సూర్య ప్రకాష్, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# బత్తిని శ్రీనివాస్ గౌడ్ భారీ మెజార్టీతో గెలుపు

### నన్ను ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు
### 138 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపు
### 12వ వార్డు సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్



అక్షర విజేత గజ్వేల్:
సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో 12వ వార్డు సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ 138 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగింది. నాపై నమ్మకంతో అహర్నిశలు కష్టపడి నన్ను నమ్మి ఓట్లు వేసి మండలంలో భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్ల అందరికీ రుణపడి ఉంటానని ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ 12వ వార్డును అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్తూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని తెలిపారు.

# వానరానికి అంత్యక్రియలు నిర్వహించిన నాయిని సందీప్.



అక్షర విజేత గజ్వేల్:
అనారోగ్యంతో విగతజీవిగా పడి ఉన్న వానరానికి అంతిమ సంస్కారాలు నిర్వహించిన బీజేపీ సీనియర్ నాయకుడు నాయిని సందీప్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 12వ వార్డులో ఒక వానరం విగతజీవిగా పడి ఉందని కాలనీ వాసులు ఇచ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి చూడగా చలనం లేకుండా ఉన్న వానరాన్ని తీసుకొని వెళ్లి కల్పకవనం అర్బన్ పార్క్ లో అంత్యక్రియలు ( పూడ్చివేయడం ) నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అవినాష్ చారి, స్వామి యాదవ్ లు పాల్గొన్నారు.



# లక్ష్మీపతి గౌడ్ ని పరామర్శించిన కోదండ రెడ్డి, మర్రి నిరంజన్ రెడ్డి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి లక్ష్మీపతి గౌడ్ కుమారుడు మంగళ్ పల్లి పటేల్ గూడ మాజీ సర్పంచ్ పాశం భాస్కర్ గౌడ్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ ముదిరెడ్డి కోదండ రెడ్డి, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి లు సోమవారం ఎంపీ పటేల్ గూడలో లక్ష్మీపతి గౌడ్ ని కలిసి పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యాన్నిచ్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 2001లో పాశం భాస్కర్ గౌడ్ పటేల్ గూడ సర్పంచిగా నేను ఆదిభట్ల సర్పంచ్ గా ఉన్నటువంటి సందర్భంలో గ్రామ ప్రజలకు చేసిన సేవలను జ్ఞాపకాలను గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకుని కోల్పోయిందని అతను చేసిన సేవలు ప్రజలకు ఎల్లకాలం గుర్తుండిపోతాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలి

## -సమీక్షా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ నగరంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే ఇటీవల టి యు ఎఫ్ ఐ డి సి ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించేందుకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం సుభాష్ నగర్ లోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన అధికారులతో మాట్లాడుతూ నగరంలోని రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనులు, టి యు ఎఫ్ ఐ డి సి ద్వారా చేపడుతున్న పనుల



నాణ్యత, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పురోగతిపై ఎమ్మెల్యే అధికారులతో విస్తృతంగా సమీక్షించారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దే బాధ్యత నియోజకవర్గానికి చెందిన ప్రతి ఒక్క అధికారి బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా తన నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, మున్సిపల్ ఈ.ఈ సుదర్శన్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ డి ఈ ప్రవీణ్, పబ్లిక్ హెల్త్ అధికారి డి ఈ నాగేశ్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ అధికారి ఏఈ శివకృష్ణ , మున్సిపల్, ఆర్ అండ్ బి, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :



మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 18 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. అనంతరం వీరిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ హైమద్ మొయిద్దిన్ ముందర హాజరుపర్చినట్లు పేర్కొన్నారు. ఇద్దరికి వారం రోజులు జైలు శిక్ష, 16 మందికి రూ. 10,000 చొప్పున సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ హైమద్ మొయిద్దిన్ జరిమానా విధించినట్లు తెలిపారు.

# మూడో విడత జీపీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి
: శాంతియుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు 1100 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు మంగళవారం నిజామాబాద్ సీపీ సాయి చైతన్య తెలిపారు. మూడో విడత ఆర్మూర్ డివిజన్ పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఈ డివిజన్ పరిధిలో ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. మూడు చెక్ పోస్ట్ లను ( పోతంగల్ , సాలూర , ఖండ్గావ్ ) ఏర్పాటు చేసి నిర్విరామముగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24 / 7 వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 60 సమస్యాత్మక ప్రాంతాలలో పటిష్ట మైన నిఘా వ్యవస్థ ఏర్పాట్లు చేశామన్నారు. 24 ఎఫ్.ఎస్.టీ టీమ్స్ , 4 ఎస్. ఎస్. టీ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో మొత్తము 194 మందిని సంబంధిత తహసీల్దారుల ముందు హాజరు పరిచి బైండోవర్ చేశారన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమా నియమావళిని ఉల్లంఘించినటువంటి వారిపై ఇద్దరిపై నందిపేట, కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేశామన్నారు. అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించరాదని, ఎవరైనా అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించి నట్లయితే వారిపై 163 బి.ఎన్.ఎస్.ఎస్,. చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా ర్యాలీలు నిర్వహించిన ఇద్దరిపై ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేశామన్నారు.

# జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి

## -టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్

రాయలసీమ వర్షం న్యూస్ నంద్యాల డిశంబర్ 16 గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో డిశంబర్ 23 వ తేదీ స్థానిక నేషనల్ డిగ్రీ కాలేజీ నందు ఉదయం 9 గంటలకు మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ తెలిపారు

ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , నేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్ వేణు, మస్తాన్ వలి , శ్రీనివాసులు, టీడీపీ నాయకులు షేక్ మొహమ్మద్ రఫీ (మున్నా), జైలాన్, గోవింద నాయుడు, నాగరాజు, మున్నా తో కలిసి టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ రిలీజ్ చేశారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 20 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని . దాదాపు 1890 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ గారు సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు



# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి.


కడియం



కడియం మండలం పొట్టిలంక 216ఏ నెంబరు జాతీయ రహదారి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు కడియం ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం కడియం మండలం కడియపులంక నుండి వస్తున్న లారీ పొట్టిలంక జాతీయ రహదారిపై ఏర్పాటుచేసిన డివైడర్ నుండి వేమగిరి వైపు వెళ్లేందుకు యూటర్న్ తిరుగుచుండగా కడియపులంక వైపు నుండి రావులపాలెం వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న కడియపులంకు చెందిన కర్రి సూరిబాబు(బాబీ)(35) లారీని వెనుక భాగంలో బలంగా ఢీకొనడంతో సంఘటన స్థలంలోని మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# టీడీపీ అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ ఉగ్రకు అభినంధనలు

ఒంగోలు,



వెనుక బడిన ప్రాంతమైన కనిగిరి నియోజక వర్గం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న కనిగిరి శాసన సభ్యులు, డైనమిక్ లీడర్ డాక్టర్ ముక్కు. ఉగ్ర నరసింహారెడ్డి చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా. శ్రీనివాస్ తదితరులు డాక్టర్ ఉగ్రను ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులుగా నియమించడం పట్ల పలువురు టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినంధనలు తెలిపారు. కనిగిరి నియోజక వర్గంతో పాటు ప్రకాశం జిల్లా లోని వెనుక బడిన, మారుమూల ప్రాంతాల ప్రజల అభివృద్ధి కోసం పాటుపడే అవకాశం డాక్టర్ ఉగ్రకు దక్కిందని, ఇది హర్షించదగిన విషయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి టి. జాన్సన్, కే.ఎస్.ఎస్. నియోజక వర్గం అధ్యక్షులు షేక్. షరీఫ్, కనిగిరి పట్టణ టీడీపీ అధ్యక్షులు ఫిరోజ్, కనిగిరి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల. రవి, కనిగిరి మున్సిపాలిటీ 12వ వార్డు మాజీ కౌన్సిలర్ బాలబాబు తదితరులు పేర్కొన్నారు. అభివృద్ధి పరంగా అన్ని విధాలుగా, అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న కనిగిరి నియోజక వర్గం పరిధిలో గల 6మండలాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐ.టి, విద్యా శాఖ మంత్రి నారా. లోకేష్ తదితరుల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి ఏ విధంగా కృషి చేస్తున్నారో అదే విధంగా భవిష్యత్ కాలంలో ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రకాశం జిల్లా అభివృద్ధికి అదే విధంగా కృషి చేస్తారని టీడీపీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రకాశం జిల్లా టీడీపీ నూతన అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి అభినంధనలు తెలిపి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపిన వారిలో కాపునాడు రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ డాక్టర్ నాయుడు.మాల్యాద్రి, కాపు సంక్షేమ సేన జిల్లా ఉపాధ్యక్షురాలు శైలజా నాయుడు, మార్కాపురం నియోజక వర్గం మహిళా అధ్యక్షురాలు సిద్ధం. కృష్ణవేణి, కందుకూరు నియోజక వర్గం మహిళా అధ్యక్షురాలు చదలవాడ కామాక్షి నాయుడు తదితరులు ఉన్నారు.

# చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలి

బుచ్చిరెడ్డిపాలెం

ఎప్పుడూ నాలుగు గోడల మధ్య చదువులే కాకుండా విద్యార్థులను క్రీడల దిశగా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన 69 వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె వాలిబాల్ కోర్టులో బంతి ఎగురవేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల మధ్య పరస్పర సహకారం, కష్టపడే స్వభావం వుంటేనే వాలిబాల్ లాంటి క్రీడలో రాణించ గలుగుతారన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని, గెలిచినా, ఓడినా, ప్రయత్నాన్ని మాత్రం ఎప్పటికీ ఆపకూడదన్నారు. నెల్లూరు జిల్లా మీద నమ్మకంతో 12 జిల్లాల నుంచి వాలీబాల్ పోటీలకు పిల్లలను పంపిన వారి తల్లి తండ్రులను ఆమె అభినందించారు. బుచ్చిరెడ్డి పాళెంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీలలో విజేతలై కడపలో జరిగే నేషనల్స్ లో ఎంపిక కావాలని క్రీడాకారులకు ఆమె ఆశ్వీరచనాలు అందచేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక విద్యతో పాటు క్రీడలను కూడా ప్రోత్సాహకాలు అందచేస్తుందన్నారు. విద్యా శాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో క్లాస్ కు ఒక టీచర్ విధానం, పాఠశాలలో నాణ్యమైన భోజనం, నాణ్యమైన బ్యాగులు, స్టడీ కిట్ల గురించి వివరించారు. ఇటీవల రాష్ట వ్యాప్తంగా ప్రభుత్వం పాఠశాలలో నిర్వహించిన పిటిఎం గురించి ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తల్లి తండ్రులు మరియు ఉపాధ్యాయుల మధ్య సమన్వయం అవసరమన్న విషయాన్ని మంత్రి లోకేష్ గురించి పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ గురించి ఆమె తెలిపారు నెలల్లో రెండుసార్లు ప్రజా ప్రతినిధులు ఉద్యయాలను సందర్శించి బోధన మరియు విద్యార్థుల స్థితిగతులను పర్యవేదించాలని కోరారు క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎస్ జి ఎఫ్ అధికారులు నిర్గహక్కులు కోర్సులు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు ఆమె అభిమానములు తెలిపారు క్రీడా మైదానాలలో సదుపాయాలు



మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ కమిషనర్ హనుమాన్ భాష సీఐ శ్రీనివాసులు రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి దువ్వూరు కళ్యాణ్ రెడ్డి టిడిపి పట్టణ గుత్తా శ్రీనివాసులు మాజీ పట్టణ అధ్యక్షులు ఎన్ వి శేషయ్య మున్సిపల్ కౌన్సిలర్లు టిడిపి నాయకులు కార్యకర్తలతో పాటు బిజెపి జనసేన నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన డిప్యూటీ ఎంపీడీవోలు




కందుకూరు, : కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావుని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నూతనంగా మండలాలకు నియమితులైన జి ఎస్ డబ్ల్యూ ఎస్ గుడ్లూరు డిప్యూటీ ఎంపీడీవో విజయభాస్కర్, కందుకూరు డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాలు సక్రమంగా పనిచేసేటట్లు చూడాలని, సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని ఎమ్మెల్యే సూచించారు.

# రైతుల ధరల సంక్షోభంపై లోక్‌సభలో వైసీపీ ఎంపీ గురుమూర్తి అడ్జర్న్‌మెంట్ మోషన్.

తిరుపతి/

రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన ధరల సంక్షోభంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసు ఇచ్చారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోవడం, కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ లేకపోవడం వలన దేశవ్యాప్తంగా రైతులు తీవ్రమైన ఆర్థిక నష్టాలలోకి నెట్టబడుతున్నారని ఆయన తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంట ఉత్పత్తి ఖర్చు కంటే కనీసం 50 శాతం అధికంగా కనీస మద్దతు ధర ఇవ్వాలన్న హామీ ఇప్పటికీ అమలుకాలేదని ఆయన విమర్శించారు.

విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులు, విద్యుత్, నీరు, రవాణా వంటి వ్యవసాయ వ్యయాలు విపరీతంగా పెరిగినప్పటికీ రైతులకు తగిన ధరలు దక్కడం లేదని ఈ నోటీసులో ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతులు ఆలస్యమైన చెల్లింపులు, మధ్యవర్తుల దోపిడీ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పత్తికి కనీస మద్దతు ధర రూ.8,110 ఉండగా మార్కెట్లో రూ.6 వేల నుంచి రూ.7 వేలకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, టమోటా, అరటి వంటి పంటల ధరలు కిలోకు రూ.1 నుంచి రూ.2కే పడిపోయి రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్నారని తెలిపారు.ఈ పరిస్థితులు కొనసాగితే వ్యవసాయం పూర్తిగా నిలదొక్కుకోలేని స్థితికి చేరుతుందని ఎంపీ హెచ్చరించారు. రైతులను ఆదుకోవడానికి, వారి జీవనాధారాన్ని రక్షించడానికి స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర చట్టాన్ని వెంటనే తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డాక్టర్ మద్దిల గురుమూర్తి డిమాండ్ చేశారు.



# పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంపై సిబ్బందికి శిక్షణ

పలమనేరు,

పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమాన్ని డాక్టర్ సురేఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని యూపీఎస్సీ కాకాతోపు మరియు యూపీఎస్సీ పాతపేట పరిధిలోని పల్స్ పోలియో కార్యక్రమం గురించి బూత్ కోఆర్డినేటర్స్ మరియు వాలంటీర్లకు ట్రైనింగ్ ఇచ్చారు.ఇందులో అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ ఆయాలు ఏఎన్ఎం మరియు ఆశాలకు రూట్ సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చారు.డిసెంబర్ 21వ తేదీ ఆదివారం జరుగు పల్స్ పోలియో కార్యక్రమమును జయప్రదం చేయాలని, జీరో టు 5 ఇయర్స్ లోపు పిల్లలకు రెండు చుక్కల పోలియో డ్రాప్స్ వేయాలన్నారు.21వ తేదీ ఆదివారము ఉదయము 7గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలియో చుక్కలు బూత్ లో వేస్తారని మున్సిపాలిటీ పరిధిలో 25 పల్స్ పోలియో బూతులు ఏర్పాటు చేశామని,ఒక ట్రాన్సిస్ట్ పాయింట్ పలమనేరు బస్టాండ్ నందు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకుని పోలియో వ్యాధి లేని భారతదేశము సాధించాలని కోరారు. 26 బూతులలో 4786 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పలమనేరు సబ్ యూనిట్ అధికారి జయశంకర్ వైద్య ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.అలాగే21వ తేదీ తప్పిపోయిన పిల్లలకు 22,23 తేదీలలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని ఈ కార్యక్రమంలో భారత పౌరులందరూ తమ వంతు సామాజిక బాధ్యతగా భావించి అందరికీ తెలియజేసి పోలియో వ్యాధి లేని భారతదేశమును చేయాలని పిలుపునిచ్చారు.

# సమస్యాత్మక భూమిని పరిశీలించిన రెవెన్యూ అధికారులు

పలమనేరు,

గంగవరం మండల కేంద్రంలోని శ్రీలంక కాలనీ,అంబేద్కర్ భవన్ వద్ద నున్న భూమిలో దేవాలయం నిర్మించాలని శ్రీలంక కాలనీ వాసులు ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో కొంతమంది దళిత సంఘాల నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో సోమవారం ఇరువర్గాలు సంబంధిత గంగవరం తసిల్దార్ మరియు పలమనేరు ఆర్డీవో అధికారులతో బాటు జిల్లా కలెక్టరుకు సైతం పిర్యాదు చేసారు.దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఆ సమస్యాత్మక భూమిని పరిశీలించి,నివేదిక ఇవ్వాలని ఇక్కడి అధికారులను ఆయన ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాలు మేరకు మంగళవారం పలమనేరు ఆర్డీవో భవాని ఆ స్థలాన్ని ఇరువర్గాల సమక్షంలో రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. సాధ్యమైనంత త్వరలో సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.



# పారిశ్రామిక అభివృద్ధికి బాట - నిమ్జ్ భూసేకరణకు వేగం...

## -జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, డిసెంబర్ 16)
జిల్లాలో అమలవుతున్న ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫాక్చరింగ్ జోన్ ( నిమ్జ్)తో పాటు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టి జిఐ ఐ సి )ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిమ్జ్, రెవెన్యూ, టీజీఐఐసీ అధికారులతో భూసేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి, రైతులకు చెల్లించాల్సిన పరిహారం సకాలంలో అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిమ్జ్ ఫేజ్%-×% పరిధిలో మిగిలి ఉన్న భూముల స్వాధీనాన్ని వేగవంతం చేసి, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎన్ ఐ సి డి సి కు వెంటనే అప్పగించాలని సూచించారు. ఫేజ్%-×%లో బర్దిపూర్, యెల్గోయి గ్రామాల్లో కొంత భూమి ఇంకా స్వాధీనం కావాల్సి ఉందని, అలాగే ఫేజ్%-××% పరిధిలోకి వచ్చే హద్నూర్ గ్రామంలోని కొంత భాగాన్ని కూడా ఎన్ అవసరాల కోసం భూసేకరణ పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు .ఇప్పటికే ఎన్ ఐ సి కు అవసరమైన భూమిలో సుమారు 93 శాతం భూమిని స్వాధీనం చేసుకుని టీజీఐఐసీకి అప్పగించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన భూముల స్వాధీనాన్ని త్వరగా పూర్తి చేసి, ప్రాజెక్టు పురోగతికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు.



భూసేకరణను వేగంగా పూర్తి చేయడమే కాకుండా రైతులకు తక్షణమే ప్రయోజనం అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, నిమ్జ్ ప్రత్యేక అధికారి విశాలాక్షి, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, నిమ్జ్ డిప్యూటీ తహసీల్దారు ఆనంద్ కుమార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ ఉప సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే

ఝరాసంగం
నూతనంగా ఎనికైన ఝరసంఘం మండలం ప్యారావరం గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ నాయకులు బస్వరాజ్ పటేల్,మాణిక్ యాదవ్,మహేష్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను సన్మానించి శు భాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మామిడిపల్లి సర్పంచ్ మహబూబ్ పటేల్‌ను సన్మానించిన సిపిఐ జిల్లా కార్యదర్శి జలలొద్దీన్

జహీరాబాద్
రాయికోడ్ మండలం మామిడిపల్లి గ్రామం మహేబూబ్ పటేల్ పటేల్ బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గా గెలుపొందడంతో మంగళవారంజహీరాబాద్ పట్టణం భారత్ నగర్ లో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి జలలో ద్దీన్ నివాసం లో ఆయన కు పూలమాల శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జాలలో ద్దీన్ మాట్లాడుతూ మైబూబ్ పటేల్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



# వ్యవసాయానికి శాస్త్ర సాంకేతిక తోడవ్వాలి

జహీరాబాద్
జహీరాబాద్ మండలం రంజోల్ క్లస్టర్ ఏ ఈ ఓ ప్రదీప్ కుమార్ పెన్ గన్ న్యూస్ తో ఆయన మాట్లాడుతూయూరియా పంపిణీ కోసం ప్రత్యేక యాప్ రాబోతుంది అన్నారు. ఇప్పటికే వాట్స్ అప్ ఛానల్ ద్వారా రైతులకు సమాచారం ఇస్తున్నాం అన్నారు యూరియా కొనుగోలులో ఈపాస్ సిస్టమ్ ల్యాండ్ రికార్డ్ ఆధారంగా యూరియా సరఫరా యూరియా పక్కదారి పట్టకుండా ఉండడానికి ఈ ఆలోచన వచ్చిందన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోనే యాప్ నిర్వహణ ప్రభుత్వ రంగ సంస్థ ఐనా ఎన్ ఐ సి దాన్ని తయారు చేసింది. రాష్ట్రంలో మొత్తం 10వేల యూరియా పంపిణి కేంద్రాలున్నాయి వాటిని కూడా పెంచే ప్రయత్నం చేస్తాం.అందులో 30 శాతం కేంద్రాలు గవర్నమెంట్



ఆధ్వర్యంలో ఉంటే మిగతా 70 శాతం ప్రైవేట్ వి యూరియా పంపిణి ఒకే వద్ద కాకుండా డిసెంట్రలైజ్డ్ చేయాలని.. చూస్తున్నాం దాని కోసం అదనపు కేంద్రాల ఏర్పాటు చేస్తాం ఇంటి వద్దనే ఉండి యూరియా బుక్ చేసుకోవచ్చు-సెల్ నెంబర్ , పట్టాదార్ పాస్ బుక్ ఉంటే సరిపోతుంది - రాష్ట్ర వ్యాప్తంగా యూరియా నిల్వలు కూడా ఇంట్లో ఉండి చూసుకోవచ్చు మన జిల్లాలో, మండలంలో గ్రామంలో ఎన్ని యూరియా బస్తాలు ఉన్నాయో కూడా ఈజీగా తెలుసుకోవచ్చు ఇంట్లో ఉండి సినిమా టికెట్లు బుక్ చేసుకునేట్లుగానే యూరియా బుక్ చేసుకోవచ్చు వరి, పత్తి , మొక్క జొన్న , మిర్చి , ఇతర పంటలు ఏ పంట వేస్తున్నారో దాన్ని బట్టి యూరియా సప్లై ఉంటుంది, యూరియా ఎక్కువ కావాలని వేసే పంట కాకుండా మరో పంట అని టిక్ చేస్తే.. పంట కొనే సమయంలో ఇబ్బంది అవుతది చిన్న సన్నకారు రైతులకు ఒకే విడతలో యూరియా ఇస్తాం- చిన్న రైతులను ఇబ్బంది పెట్టొద్దని ఆ నిర్ణయం -పెద్ద రైతులు ఒకే సారి 20,30 యూరియా బస్తాలు తీసుకెళ్తే ఇబ్బంది ఉంటదని .. వారికీ రెండు మూడు దశల్లో యూరియా ఇస్తాం నెలరోజుల్లోనే పెద్ద రైతులకు కావాల్సినంత యూరియా మూడు విడతల్లో ఇస్తాం పట్టాదారు వివరాలు యాప్ లో ఎంట్రీ చేయగానే ఆయా జిల్లాలకు వెళ్ళిపోతుంది కౌలు రైతులు కూడా బుక్ చేసుకొని యూరియా తీసుకోవచ్చు ఆధార్ , పేరు తోపాటు పట్టదార్ పాస్ బుక్ ఎంట్రీ చేస్తే చాలు..ల్యాండ్ ఓనర్ కు ఓటీపీ వస్తది.. దాన్ని కౌలు దారు తెలుసుకొని ఎంట్రీ చేయాలి -డీలర్ లు కూడా బుక్కింగ్ ఆధారంగానే యూరియా అమ్మకాలు చేపట్టాలి ప్రస్తుతం యూరియాను మాత్రమే యాప్ లో పెట్టాం డీఏపీ ఇతర కంప్లెక్స్ ఎరువులు నార్మల్ గా కొనుకోవచ్చు యాప్ ద్వారా డీలర్ వద్ద ఎన్ని బ్యాగ్ లు ఉన్నాయో ఈజీగా తెలిసిపోతుంది.డీలర్ కు ఎన్ని లారీల లోడు వచ్చాయో యాప్ లో తెలపాలి,డీలర్ వద్దకు ఫార్మార్ రాకుండానే యూరియా తీసుకెళ్లొచ్చు బుక్కింగ్ ఐడీ లో ఉంటే చాలు.. 24 గంటల పాటు బుక్కింగ్ చేసిన ఐడీ పనిచేస్తది ఆ గడువు లోపు రాకుంటే మరోసారి బుక్ చేసుకోవాలి - రైతుకు ఇబ్బంది లేకుండా యూరియా సప్లై ఉండేలా యాప్ వస్తుంద యూరియా బుక్కింగ్ లో వ్యవసాయ అధికారులు, డీలర్లు కూడా బుక్ చేయాలని ఆదేశాలు ఇచ్చాం రైతులకు అవగాహన లేకుంటే అగ్రి అధికారులను సంప్రదించాలి.మహిళా గ్రూప్ ల సహాయం కూడా తీసుకుంటాం - మొన్న 400 బస్తాలు వస్తే 1000 మంది రైతులు వచ్చి లైన్ లో నిల్చున్నారు సకాలంలో సప్లై చేయాలని భావిస్తున్నాం.యూరియా కష్టాలు లేకుండా చేస్తున్నాం-అక్టోబర్ మార్చి సీజన్ కు 10లక్షల మెట్రిక్ టన్నులు అవసరం 4.50 వేల మెట్రిక్ టన్నుల యూరియా ప్రసెంట్ అందుబాటులో వుంది రామగుండం ఫర్టిలైజర్ ఇండస్ట్రీ లో టెక్నీకల్ సమస్యలతో ఆగిపోయింది లాస్ట్ సీజన్ లో యూరియా కొరతకు అనేక కారణాలున్నాయి రామగుండం తోపాటు కేంద్రం నుండి వచ్చే యూరియా సకాలంలో రాలేదు.వచ్చిన యూరియాను రైతులు ముందస్తుగా తీసుకున్నారు అని తెలిపారు..



# నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

రాయికోడ్ 16డిసెంబర్)
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని నాగ్వార్ గ్రామం లో ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ గా గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లను మంగళవారం నాడు
జిల్లా గ్రథాలయ సంస్థ ఛైర్మెన్ గొల్ల అంజయ్య ఆధ్వర్యంలో గ్రామ నూతన పాలక వర్గం అయినటువంటి గ్రామ సర్పంచ్ గురు దాస్,ఉప సర్పంచ్ రాయిపల్లి పాండు, వార్డ్ మెంబెర్స్ యువ నాయకులు,కార్యకర్తలు కలిసి ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజ నరసింహను కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది.నూతన కార్యవర్గాన్ని మంత్రి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మారెడ్డి గూడెం లో చరిత్ర ను తిరగ రాసిన జైపాల్ నాయక్

## - 8 వార్డులు క్లిన్ స్వీప్

## -420 ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపు







చౌటకుర్ న్యూస్
ఆదివారం నాడు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బొమ్మరెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ గా జైపాల్ నాయక్ 420 ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపొందారు 8 వార్డు లను క్లిన్ స్విప్ చేసి విజయ దంక మేగించారు, ఈ సందర్భంగా జైపాల్ నాయక్ మాట్లాడుతు ఇంతటి భారీ మెజారిటీ తో గెలిపించిన గ్రామ ప్రజలకు పాదాభివందనలు తెలుపుతు ఈ గెలుపు గ్రామ ప్రజలకు అంకితం చేస్తూ సహకరించినా ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేసారు.

# నూతన సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే

ఝరాసంగం
నూతనంగా ఎనికైన బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాణిక్ రావు,డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ జీర్లపల్లి అమరేశ్వరి శివమణి,గుడ్ పల్లి సుదర్శన్ రెడ్డి,చిలెమామిడి జైరాజ్,కంబాలపల్లి రాజు,నర్సాపూర్ జైపాల్ రెడ్డి లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# జనం మెచ్చిన నాయకుడు పులిమామిడి రాజు

సదాశివ పెట్
పి ఎం అర్ అనగా ప్రజల మనిషి రాజు అని, సుహాస్ ప్రాజెక్ట్స్ బిల్డింగ్ ట్రస్ట్ క్రియేటింగ్ ఎక్సలెన్సు చైర్మన్ సామినేని అంజలి మరియు కృష్ణ అన్నారు. పులిమామిడి రాజు జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ పట్టణంలో సోమవారం రోజున సుహాస్ ప్రాజెక్ట్స్ అధినేత అంజలి కృష్ణ ఆధ్వర్యంలో వారి



మిత్రబృందంతో కలిసి సుహాస్ ప్రాజెక్ట్స్ ఆఫీసు నందు పులిమామిడి రాజును స్టాఫ్ అందరూ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్చాన్ని అందించి పి.ఎం.ఆర్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. తదుపరి రాజుతో కేక్ కట్ చేహించి హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. ఇట్టి సందర్భంగా అంజలిగారు మాట్లాడుతూ పులిమామిడి రాజు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని, వారు ప్రజలకు రానున్న రోజులలో పి.ఎం.ఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు మరింత సేవాకార్యక్రమాలను అందించాలని, వారికున్న మంచి మనసు ఏమిటంటే పేదవారిని చూడగానే చలించే మనస్తత్వం ఉండడం సంగారెడ్డి జిల్లాలోనే ఎవ్వరికి ఉండకపోవచ్చని, అలాంటి వారు సంగారెడ్డి ప్రజలకు దొరకడం వారి అదృష్టమన్నారు. రాబోయే రోజుల్లో వారి ఆశయం సంగారెడ్డి నియోజక వర్గం ఎమ్మెల్యేగా గెలవడం. వారి కోరికను ఆభగవంతుడు వారికి ప్రసాదించాలని మా అందరి తరపున ప్రార్థిస్తామన్నారు. పులిమామిడి రాజు చేసే మంచి పనిలో మేమందరం ఆయనకు వెన్నంటూ ఉంటామని వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఇట్టి మంచి పనికి మా సుహాస్ ప్రాజెక్ట్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, యాదయ్య, ప్రసాద్, నకుల్, రాగం అనిల్, సోమ శంకర్ పాల్గొన్నారు.

# మాజీ సొసైటీ చైర్మన్ బస్వరాజ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

జహీరాబాద్
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం ఏడాకుల పల్లి సొసైటీ చైర్మన్ ప్యాలవారం బస్వరాజ్ ను జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు సన్మానించారు. రెండవ విడత ఎన్నికల్లో భాగంగా ప్యాలవారం సర్పంచ్ ను గెలిపించడం లో ప్రధాన పాత్ర వహించి గెలిపించిన సందర్భంగా ఆయన ను శాలువాతో సన్మానించి అభినందించారు.. ఈ కార్యక్రమం లో ప్యాలవారం సర్పంచ్ రాజకుమార్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జన్మదిన మరియు సర్పంచ్‌గా విజయం సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న -ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం

జహీరాబాద్
ఝరాసంఘం మండలం బొర్గావ్ గ్రామంలో కేతకి సంఘమేశ్వర ఆలయ మాజీ చెర్మన్ హన్మన్న పాటిల్ మనవరాలి జన్మదిన వేడుకలు,మరియు వారి కుమారుడు నాగేందర్ గ్రామ సర్పంచ్ గా గెలుపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం పాల్గొని శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో నాయకులు జి.నర్సింలు,యస్.గోపాల్,చెంగల్ జైపాల్,మాజీ సర్పంచ్ దేవదానం,టి.వీరన్న,పి.బస్వరాజ్,మల్లన్న,యం.వీరన్న,బి.గోపాల్,బి.దిలీప్,టి.విఠల్, తదితరులు పాల్గొన్నారు.



# పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాల పరిశీలన జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు

ఉమ్మడి వరంగల్ జిల్లా డిసెంబర్ 16
హనుమకొండ గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివకుమార్ నాయుడు మంగళవారం హనుమకొండ జిల్లాలోని పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్%-%రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు. నడికూడ, శాయంపేట, ఆత్మకూర్ మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఎన్నికల సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లతో సమావేశమై పోలింగ్, కౌంటింగ్‌కు సంబంధించిన పలు అంశాలపై




సూచనలు, మార్గదర్శకాలు ఇచ్చారు. కేంద్రాలలో చేపట్టిన ఏర్పాట్లను సంతృప్తికరంగా ఉన్నాయా లేదా అన్నది పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నిర్మల, శాయంపేట ఎంపీడీవో ఫణి చంద్ర, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నడికూడ ఎంపీడీవో రామకృష్ణతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ముప్పారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన నూతన సర్పంచ్ రేణుక వెంకట్

ఉమ్మడి వరంగల్ జిల్లా డిసెంబర్ 16
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని నూతన సర్పంచ్ గుంటిపల్లి రేణుక వెంకట్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం దీవెనలు కోరుకున్నారు. ఆలయ దర్శనానంతరం సర్పంచ్ మాట్లాడుతూ, ముప్పారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని, ప్రజల సహకారంతో పారదర్శక పాలన అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, వార్డ్ మెంబర్లు, గౌడ సంఘం పెద్దలు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# ‘ఉపాధి హామీ’ ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్రం అడుగులు

### -మహాత్మాగాంధీ పేరు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

### -తెలంగాణ లోని కేంద్ర మంత్రులు, ఎంపీలు ప్రజలకు సమాధానం చెప్పాలి

### - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్, డిసెంబర్ 16(

20 సంవత్సరాల క్రితం సోనియా గాంధీ చైర్ పర్సన్ గా కేంద్రంలోని యుపీఏ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాలలోని పేదలకు భరోసా కల్పించడానికి మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం మాత్రం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు.. నగరంలోని సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉపాధి దొరుకుతుందని గత పన్నెండు సంవత్సరాలుగా అధికారంలో కొనసాగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం ఏ ఒక్క పథకం



తీసుకురాకపోగా ఉన్న పథకాలను తొలగిస్తోందని అన్నారు.. పార్లమెంటులో నూతన బిల్లు ప్రవేశపెట్టిన ఎన్డీఏ ప్రభుత్వం అప్పటికి ఇప్పటికీ 20 శాతం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినప్పటికీ కనీసం కూలీ రేటు పెంచాలన్న సోయి కూడా లేదని అన్నారు.. పని దినాలు కేవలం 25 రోజులు మాత్రమే పెంచారని అన్నారు. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రకంగా నిర్దిష్ట మొత్తాన్ని కేటాయిస్తామని పేర్కొనడం వెనుక బీజేపేతర రాష్ట్రాల ప్రభుత్వాలకు మొండి చేయి చూపే కుట్ర ఉందని నరేందర్ రెడ్డి ఆరోపించారు. మహాత్మాగాంధీ పేరు తొలగించడంలో ఉన్న శ్రద్ధ పేదలకు న్యాయం చేయాలన్న దాంట్లో లేదని నరేందర్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ లోని కేంద్ర మంత్రులు బీజేపీ ఎంపి లు ప్రజలకు సమాధానం చెప్పాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పిట్టల రవీందర్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,దండి రవీందర్,మేకల నర్సయ్య,రమణా రెడ్డి,సుదర్శన్,మేరాజ్,మాసుం ఖాన్, తోట అంజయ్య,బషీర్, పెద్దిగారి తిరుపతి,కొట్టె ప్రభాకర్,అష్రఫ్,బత్తుల రాజ్ కుమార్,బషీర్,భారీ,సాయిరాం, ఉప్పరి అజయ్,యోనా తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు: సీపీ గౌష్ ఆలం

కరీంనగర్, డిసెంబర్ 16,(

?కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 17, 2025న జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందితో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.

**ఎన్నికల వివరాలు:**
మూడవదశ మండలాలు (5):కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ . సైదాపూర్ ఐదు మండలాల పరిధి.

**గ్రామ పంచాయతీలు: 111**

**మొత్తం పోలింగ్ కేంద్రాలు: 1034**

**ముఖ్య భద్రతాంశాలు:** ప్రతీ మండలానికి ఒక ఏసీపీ అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ పోలింగ్ కేంద్రాలు గల మండలాలలో ఇద్దరు ఏసీపీ లను సైతం కేటాయించామని తెలిపారు.

**సున్నిత/సమస్యాత్మక కేంద్రాలు:** గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు.

**బలగాల మోహరింపు:** ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.

**స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్:** ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు.

**పోలింగ్ కేంద్రం నిబంధనలు:** పోలింగ్ కేంద్రాల



పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.

**పోలీస్ సిబ్బంది కేటాయింపు:**
మూడవదశ ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుల్స్, 460 కానిస్టేబుళ్ళు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178హోంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సీ.సీ. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు.

**కమ్యూనికేషన్ నిఘా:**
సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్



లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.

**నిషేధాజ్ఞలు:** శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

**విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:**
ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు.
సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# ఫెర్టిలైజర్ యాప్‌పై అవగాహన కల్పించాలి

### -ఆయిల్ పామ్ పంట పై రైతులకు వివరించాలి-ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలి-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### -ఫెర్టిలైజర్ యాప్, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధన పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి కలెక్టర్ సమీక్ష

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16(

రైతులకు ఎరువుల సరఫరా విషయంలో ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన లిఫెర్టిలైజర్ యాప్‌లిపై అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఫెర్టిలైజర్ యాప్ పై అవగాహన, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధన పై జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లాలోని ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన లిఫెర్టిలైజర్ యాప్‌లిపై జిల్లాలోని అన్ని రైతు వేదికల్లో ఈ నెల 19 వ తేదీన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ యాప్ ఉన్న ఉపయోగాలను రైతులకు వివరించాలని పేర్కొన్నారు. యాప్ తో రైతులకు ఎరువుల వివరాలు, ఎక్కడ అందుబాటులో ఉందో అనే సమాచారం తెలుస్తుందని, వారికి కేటాయించిన ఎరువులు అందుబాటులో ఉంటాయనే వివరాలు తెలుపాలని సూచించారు. ఎక్కడి నుంచి అయినా రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం వివరాలతో లాగిన్ అయితే వారికి పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.
ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ పెరగడం వల్ల రైతులకు అధిక లాభం జరగడంతో పాటు దేశానికి కూడా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు.



ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం ప్రభుత్వం అనేక సబ్సిడీలను అందిస్తుందన్నారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి 6 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణం లక్ష్యమని తెలిపారు. ప్రతి పీఏసీఎస్ వారికి 125 ఎకరాలు, ఉద్యానవన శాఖ అధికారులకు వంద ఎకరాలు, ఏఓలకు 20 ఎకరాలు, ఏఈవోలకు 10 ఎకరాల చొప్పున లక్ష్యం నిర్ణయించామని వివరించారు
ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిగా ఉన్న రైతుల రిజిస్ట్రేషన్, పరిపాలన మంజూరు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి చూపుతున్న రైతుల వద్ద నుంచి మొక్కలు, డ్రిప్ ఏర్పాటుకు రైతుల వాటా డీడీలను సేకరించి సంబంధిత ఏజెన్సీల ద్వారా డ్రిప్ సౌకర్యం సత్వరమే అందేలా చూడాలని, నిర్దేశిత లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు ప్లాంటేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో ఉందని, జిల్లాకు సమీపంలోనే ఉందని, పంట ఉత్పత్తుల విక్రయానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### లక్ష్మీదేవిపల్లి గ్రామ సర్పంచ్ తో పాటు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

గంగాధర, డిసెంబర్ 16(



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ బాసవేణి శ్రీనివాస్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంగాధర ప్రజా కార్యాలయంలో ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలన అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. వర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సాయి గౌడ్,పవుల్ తదితరులు పాల్గొన్నారు.

# కొరటపెల్లి సర్పంచ్‌కి రాష్ట్ర అధ్యక్షుడి సన్మానం

రామడుగు, డిసెంబర్ 16(



రామడుగు మండలం లోని కొరటపెల్లి గ్రామంలో మూడవ సారి గ్రామ సర్పంచిగా ఎన్నికైన మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ గార్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు వారి కార్యాలయంలో అభిందించి, సన్మానించారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో పార్టీని పటిష్టపరిచేందుకు పనిచేయాలని వారికి సూచించారు

## కస్తూర్బా గాంధీ స్కూల్ లో ఆరోగ్య శిబిరం

బోయినపల్లి, డిసెంబర్ 16(



బోయిన్ పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను బోయిన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం సందర్శించి, పిల్లలకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను పంపిణీ చేశారు. తదనంతరం పిల్లలకు నోటి పరిశుభ్రత, హ్యాండ్ వాష్ టెక్నిక్, చలికాలంలో వచ్చే నిమోనియా, అస్తమా,ఎలర్జీకి సంబంధించిన వ్యాధులు పై పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం స్కూల్ హాస్టల్ ను సందర్శించి పిల్లలకు పరిశుభ్రమైన పోషకాహారాన్ని, వేడి వేడి గా ఎప్పటికప్పుడు అందించాలని వార్డెన్ కి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కార్తీక్, సూపర్వైజర్లు టి.హేమలత, , ఎస్.ఓ లింగవ్వ ,సబ్ సెంటర్ ఆరోగ్య కార్యకర్త ఉషాదేవి, స్కూల్ ఆరోగ్య కార్యకర్త ప్రసన్న, ఆశా కార్యకర్త లత తదితరులు పాల్గొన్నారు..

# సుడా చైర్మన్ ను కలిసిన నూతనంగా ఎన్నికైన సర్పంచులు

### -సర్పంచులకు సన్మానం

### -గ్రామాల సమస్యలు,అభివృద్ధి పై సుడా చైర్మన్ తో చర్చలు



కరీంనగర్, డిసెంబర్ 16 -

నూతనంగా ఎన్నికైన సర్పంచులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని సుడా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సుడా కార్యాలయానికి వచ్చిన సర్పంచులను నరేందర్ రెడ్డి శాలువాలతో సత్కరించి మిఠాయి తినిపించారు.ఈ సందర్భంగా సర్పంచులు గ్రామాల సమస్యలు అభివృద్ధిపై నరేందర్ రెడ్డితో చర్చించారు.జిల్లా మంత్రుల సహకారంతో సుడా నిధులతో అభివృద్ధి పనులు చేపడుదామని ఏసమస్య వచ్చినా నేను అందుబాటులో ఉంటానని ఎప్పుడైనా మా వద్దకు రావచ్చని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని నరేందర్ రెడ్డి సూచించారు.సుడా చైర్మన్ ను కలిసిన వారిలో చామనపల్లి సర్పంచ్ బోగొండ ఐలయ్య,దుబ్బపల్లి సర్పంచ్ మోతె ప్రశాంత్ రెడ్డి,ఏలబోతారం సర్పంచ్ తప్పట్ల రాజు,జూబ్లీ నగర్ సర్పంచ్ కమలాకర్,ఫకీర్ పేట్ సర్పంచ్ బొద్దుల విజయలక్ష్మి లక్ష్మీనారాయణ,బహదూరా?న్ పేట్ సర్పంచ్ గుర్రం సంధ్య తిరుపతి రెడ్డి, దుబ్బపల్లి ఉప సర్పంచ్ అల్వాల శ్రీకాంత్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి,వేల్పుల రవీందర్ రావు,మీసాల సాయిలు,బుర్ర గంగయ్య,దీకొండ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యం భద్రతకు కూటమి ప్రభుత్వం భరోసా

## - 57 మందికి 35 లక్షలు రూపాయల సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ- 18 నెలల కాలంలో 920 మందికి 7.32 కోట్ల రూపాయలు విడుదల

## - ఇంత పెద్ద మొత్తంలో సీఎంఆర్ ఎఫ్ నిధులు విడుదల చేస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదములు - ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, అ

పేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్య విషయంలో ఎంత మొత్తంలోనైనా నిధులు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.. ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్య శ్రీ పరిధిలోకి రాని చికిత్సలు చేయించుకున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిధులు మంజూరు చేస్తూ వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. తాజాగా 57 మంది లబ్ధిదారులకు 35 లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పార్టీ నాయకులతో కలిసి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారులకు అందజేశారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోనే కందుకూరు



నియోజకవర్గంలో 920 మంది లబ్ధిదారులకు 7.32 కోట్ల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశామని, పేదల ఆరోగ్యం కొరకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కందుకూరు నియోజకవర్గం ప్రజలు తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే తెలియజేశారు.. కందుకూరు పట్టణంలో 13 మంది లబ్ధిదారులకు 10.02 లక్షలు ,
గుడ్లూరు మండలంలో 9 మంది లబ్ధిదారులకు 9.64 లక్షలు ,
వలేటివారిపాలెం మండలంలో 13 మంది లబ్ధిదారులకు 4.99 లక్షలు,



లింగసముద్రం మండలంలో 11 మంది లబ్ధిదారులకు 4.17 లక్షలు,
ఉలవపాడు మండలంలో 4 మంది లబ్ధిదారులకు 3.25 లక్షలు,
కందుకూరు మండలంలో 7మంది లబ్ధిదారులకు 2.99 లక్షలు,
మొత్తం 57 మంది లబ్ధిదారులకు 35 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ ఇంత మొత్తంలో గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వంలో కూడా పేదల ఆరోగ్యం కోసం ఖర్చు పెట్టలేదని, ఇంత పెద్ద మొత్తంలో పేదల ఆరోగ్యం కొరకు ఖర్చు పెడుతున్న ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడుకి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, ఇతర నేతలు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయుల ఆటల పోటీలను తిలకించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





కందుకూరు,



కందుకూరులోని టిఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్స్ లో డివిజన్ స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆటల పోటీలు జరుగుతుండగా, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం అక్కడికి వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు. పోటీలను వీక్షించడమే కాకుండా, కాసేపు బ్యాట్ పట్టి సరదాగా క్రికెట్ ఆడారు. అంతకుముందు ఉపాధ్యాయులందరినీ పేరుపేరునా పలకరిస్తూ ఆత్మీయంగా మాట్లాడారు. పిల్లలకు పాఠాలు చెబుతూ, నిత్యం బిజీగా ఉండే ఉపాధ్యాయులు మానసిక ఉల్లాసం కోసం అప్పుడప్పుడు ఆటల పోటీలు జరుపుకోవటం సంతోషమని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. ఉపాధ్యాయులంతా కలిసి మెలిసి తరచుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ పి.పి నరసింహారావు, ఎంఈఓ లు కే.సుబ్బారెడ్డి, ఎమ్.ఎన్.కే శర్మ, పి.వి రమణయ్య, రత్నం, మల్లికార్జున, మాల్యాద్రి శివకుమార్, విశ్రాంతి వ్యాయామధికారి టి.సుబ్బారావు, కందుకూరు బాయ్స్ హై స్కూల్ వ్యాయామ అధికారి సుబ్రమణ్యం ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం: - సబ్ కలెక్టర్ హిమవంశీ





గుడ్లూరు

మండలంలోని చెమిడితపాడు సచివాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం 'వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సబ్ కలెక్టర్ హిమవంశి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామానికి పలు మార్లు వచ్చి ప్రజల సమస్యలను గుర్తించి పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.గ్రామస్థుల నుంచి వచ్చిన అర్జీలను నమోదు చేసి, సాధ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, డాక్యుమెంట్లు లేని కేసుల్లో అవసరమైన సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేయించి తిరిగి వచ్చి పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణజీపురం గ్రామం నుంచి మొత్తం 38 అర్జీలు అందాయని, వాటిలో భూసంబంధిత సమస్యలతో పాటు ఇతర సమస్యలు కూడా ఉన్నాయని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాలకిషోర్,ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఆర్ ఐ అశోక్, విఆర్ఓలు ప్రసాద్, చలమారెడ్డి రెవెన్యూ సిబ్బంది ఇంద్ర, సర్పంచులు హైమావతి, అనిత, టిడిపి నాయకులు కాకు నాగేశ్వరరావు, చిత్తారి వెంకటేశ్వర్లు మల్లికార్జున, కారసాల శ్రీనివాసులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు కారసాల బ్రహ్మానాయుడు, చిత్తారి శ్రీనివాసులు, ఏపీఎం చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.





## నూరు శాతం ఫలితాలు సాధించాలి

### -జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు కత్తి అనోజిరావు.

కంభం, డిశంబర్ 16( ప్రకాశం జిల్లా కంభం అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ను జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు కత్తి అనోజిరావు తనిఖీ చేశారు , తనిఖీ లో భాగంగా విద్యార్థుల హాజరు, మెనూ వివరాలు, ఎంతమంది విద్యార్థులు భోజన పథకాన్ని వినియోగించుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. సరుకు నిల్వ వివరాలు పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. త్రాగు నీటి సౌకర్యాలను, వంటశాలలో వంటకాల తయారీ ని పరిశీలించారు. విద్యార్థులతో సంభాషించి మెనూ అమలు, వంటకాల రుచి, సిబ్బంది తీరు మధ్యాహ్న భోజన పథకం ఏ విధంగా అమలు చేసే విషయంలో ఇబ్బందులు ఉన్నాయా వంటి తదితర విషయాలపై ఆరా తీశారు. మధ్యాహ్నం భోజన పథకం సక్రమంగా అమలవుతున్న కారణంగా పిల్లలు సంతృప్తిగా ఉన్నారని, నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలనీ ఈ సందర్భంగా కత్తి అనోజిరావు తెలియజేశారు. పాటశాల పరిదిలో జరుగుతున్న వాలిబాల్ కోర్టు నిర్మాన%శీ% పరిశీలించి పాటశాల ప్రాంగణం మొత్తం తనిఖీ చేసిన అనంతరం పరిశుభ్రత ,విద్యార్థులు క్రమ శిక్షణ తో , నిబద్ధత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ , ఎన్ జీ ఓ దున్న యోబు పాటశాల సిబ్బంది పాల్గొనారు.

## భూ సమస్యలను తక్షణం పరిష్కరించండి

వలేటివారిపాలెం మండలం ప్రజల నుంచి సేకరించే భూ




సమస్యలను పరిశీలించి తక్షణం పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ హేమ వంశీ అన్నారు. ఒక గ్రామం ఒక నెల నాలుగు సందర్శనల కార్యక్రమంలో భాగంగా సింగమనేని పల్లె లో జరిగిన గ్రామ సభకు సబ్ కలెక్టరు హాజరైనారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి అనంతరం వాటిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 13 మంది రైతులు తమ భూ సమస్యలపై అర్జీలను అందజేశారు కార్యక్రమంలో తాసిల్దార్ నయీం అహ్మద్, ఎంపీడీవో వై శంకర్రావు ఆర్ఐ ప్రసాదు, గ్రామ టీడీపీ నాయకులు అత్తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు




## రక్తదానం చేసిన శ్రీరాం నగర్ కాలనీ యువకుడు గెంటెనపల్లి ప్రసాద్

కందుకూరు,



తిరుపతిలోని కిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న ఒక పేషెంట్ కి అత్యవసరంగా రక్తం అవసరం అని విషయం తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యుడు కందుకూరు పట్టణం శ్రీరాంనగర్ కాలనీకి చెందిన గెంటెనపల్లి ప్రసాద్ గారు వెంటనే స్పందించి తన ఏబి పాజిటివ్ రక్తమును దానం చేశారు. రక్తదానం చేసిన గెంటెనపల్లి ప్రసాద్ కి పేషెంట్ తరఫు బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కందుకూర్ రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చెన్నా వెంకట రామాంజనేయులు గారు మాట్లాడుతూ గెంటెనపల్లి ప్రసాద్ గారు కందుకూరులో ఎక్కడ బ్లడ్ డొనేషన్ క్యాంపులు జరిగినా తాను పాల్గొనడమే కాకుండా తన కూతురు కొడుకుని కూడా సదరు క్యాంపులకు తీసుకొని వచ్చి అక్కడ అన్ని పనులు చూసుకుంటూ తన పిల్లలు అయిన తన తర్వాత జనరేషన్ కి కూడా రక్తదానంపై అవగాహన,ఆసక్తి కల్పిస్తున్నారనీ, అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి తాను రక్తదానం చేస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడుతున్నారని ప్రశంసించారు. కందుకూరులో రోజురోజుకీ రక్తదాతలు పెరగడం ఆనందదాయకం అని ఇంకా ఆరోగ్యవంతమైన యువత అందరూ రక్తదానానికి ముందుకు రావాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారుడు

కందుకూరు, :



మండలంలోని మాచవరం గ్రామానికి చెందిన తాటితోటి రామమ్మకి లక్షా15 వేల రూపాయల చెక్కును ఆమె భర్త మాలకొండయ్య కు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఇవ్వడం జరిగినది.దీంతో మాలకొండయ్య కుటుంబ సభ్యులు చాలా సంతోషంగా సీఎం చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలపడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాచవరం టిడిపి నాయకులు సూరం చిరంజీవి రెడ్డి ఇనకొల్లు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో వీరభద్రా చారి



కంభం, డిశంబర్ 16( ) కంభం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను కంభం మండల ఎంపీడీవో వీరభద్రాచారి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు తనిఖీల్లో భాగంగా విద్యార్థుల భోజన మెనూ వివరాలు, ఎంతమంది విద్యార్థులు భోజన పథకాన్ని వినియోగించుకుంటున్నారో అడిగి తెలుసుకొని, మధ్యాహ్నం భోజనం పథకం సదుపాయాలను పరిశీలించి బాలికలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం పాఠశాలలోని అన్ని విభాగాలను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంభం సర్పంచ్ పల్నాటి బోడేయ్య, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుత్తుల మురళిధర్‌కు ఘన నివాళులు.

కడియం



వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజమండ్రి సీటీ 50 వ డివిజన్ కార్పొరేటర్ గా, కార్పొరేషన్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా, ప్రస్తుతం పార్టీ రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి గా పార్టీ ఆవిర్భావం నుంచి అనేక సేవలు అందించిన మంచి మనసు ఉన్న వ్యక్తి అని
ఆయన మన మద్య లేకపోవడం పార్టీ కి తీరని లోటు అని గిరజాల బాబు అన్నారు. కడియం పార్టీ కార్యాలయం నందు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, పార్టీ నేతలు కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు, పాల్గొని మురళిగారికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారువారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో దాసరి నాగేంద్ర, బండారు శ్రీనివాస్, గుత్తుల రమేష్, కడియం గణేష్, పూడీ వీరబ్రహ్మం,చెల్లుబొయిన దుర్గా ప్రసాద్,ఎ. స్ వీరనాగు, చిలుకూరు రామకృష్ణ, కొసూరిసూరిబాబు, దామిశెట్టి అశోక్,బత్తిన శ్రీధర్,శిరిగినీడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు జెండాలు అవిష్కరణ - సిఐటియు

కావలి,
అఖిల భారత 18వ మహాసభల సందర్భంగా ఈరోజు కావలి పట్టణంలో ఏరియా ఆసుపత్రి వద్ద సిఐటియు అధ్యక్షుడు పసుపులేటి తిరుపాలు మున్సిపల్ ఆఫీసుఎదురుగా మునిసిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు జలదంకి బాబులు అవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్షుడు పసుపులేటి తిరుపాలు మాట్లాడుతూ అఖిలభారత సెంటర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ 18వ మహాసభలు ఆంధ్ర రాష్ట్రంలో విశాఖపట్నంలో ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరగబోతున్నాయని ఈ మహాసభలు మన రాష్ట్రంలో మొదటిసారి జరగబోతున్నాయని ఈ సభలకు కార్మికులు ఉద్యోగులు ప్రజలు సహాయ సహకారాలను అందించి జయప్రదం చేయాలని కోరారు. ముఖ్యంగా కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చిందని దీని వలన కార్మికులకు ఇతర ఉద్యోగులకు ఇబ్బందులు ఏర్పడతాయని ఈ చట్టాల వలన ప్రశ్నించే హక్కు సమ్మె చేసే హక్కు వేతనాలు పెంచుకునే హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని గతంలో ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఇది చాలా దుర్మార్గమైన విషయమని ఈ చట్టాల వలన కార్మికుల ఉద్యోగులతో పాటు అన్ని రంగాల ప్రజలు కూడా ఇబ్బందులు పడే పరిస్థితి ఉన్నదని ఈ చట్టాలను తిప్పికొట్టేందుకు కార్మిక హక్కులను సాధించుకునేందుకు ఈ మహాసభలు ఒక దిశ నిర్దేశం చేస్తాయని రాబోవు రోజులలో ఈ మహాసభలు పోరాటాలకు ఒక దిక్సూచిగా నిలుస్తాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై సిఐటియు పోరాడుతుందని అన్ని రంగాల ప్రజలకు అండగా నిలుస్తుందని, ఈ మహాసభలను జయప్రదం చేసేందుకు జనవరి 4వ తేదీన విశాఖపట్టణం నగరంలో జరుగు మహా కార్మిక ప్రదర్శనలో అన్ని



రంగాల ప్రజలు ఉద్యోగులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి పెంచలయ్య, వై కృష్ణమోహన్, ఎం పోలయ్య, ఓ. రమేషు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వసుంధర దేవి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎల్ రాజ్యలక్ష్మి, పి అనిత తో పాటు ఆశా వర్కర్స్ మున్సిపల్ వర్కర్స్ సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## విండ్రో విధానంలో ఎరువు తయారీకి శ్రీకారం చుట్టిన కావలి మునిసిపల్ కమీషనర్

కావలి,


కావలి పురపాలక సంఘపరిధిలో ఘనవ్యర్థాల నిర్వహణలో భాగంగా ఇంటింటినుంచి సేకరించిన తడిచెత్తతో విండ్రో విధానంలో సేంద్రీయ ఎరువుల తయారీ కార్యక్రమాన్ని కావలి పట్టణంలోని రైతు బజారు మార్కెట్ ప్రాంగణంలో మంగళవారం ప్రారంభించారు.
ఈ కార్యక్రమాన్ని కావలి పురపాలక సంఘ కమీషనర్ జి. శ్రావణ్ కుమార్ అధికారికంగా ప్రారంభించి,తయారైన సేంద్రీయ ఎరువులను పరిశీలించారు. చెత్తను సంపదగా మార్చే దిశగా పురపాలక సంఘం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం అని ఆయన పేర్కొన్నారు.తడిచెత్తను వేరు చేసి సేకరించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యవసాయానికి ఉపయోగపడే ఎరువులు అందించవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కావలి 1వ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ యం.డి.ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొని, పురపాలక సంఘం చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.అలాగే శానిటరీ ఇన్స్పెక్టర్ యం.డి. బషీర్, శానిటరీ సెక్రటరీలు, పురప్రముఖులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తడిచెత్తను శాస్త్రీయ పద్ధతిలో వినియోగించి సేంద్రీయ ఎరువుల తయారీ ద్వారా స్వచ్ఛతతో పాటు ఆర్థిక ప్రయోజనాలు కూడా సాధించవచ్చని అధికారులు తెలిపారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ప్రజాదర్బార్

### -మార్కాపురం శాసనసభ్యులు కందుల.నారాయణ రెడ్డి

తర్లుపాడు






తర్లుపాడు తహసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ కేకే కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించినప్రజా దర్బార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు ఉన్నటువంటి వివిధ సమస్యలు పరిష్కరించేందుకే ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులందరూ హాజరవుతారని అర్జీదారుల సమక్షంలో పరిష్కారం అయ్యే సమస్యలు వెను వెంటనే పరిష్కరించబడతాయని పరిష్కారం కాని సమస్యలు ఉంటే అవి ఎందుకు పరిష్కరించబడవో అర్జీదారులకు ఎందుకు పరిష్కరించబడవు క్షుణ్ణంగా అధికారులు తెలుపుతారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి తర్లుపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు రావి భాషాపతి రెడ్డి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు తిప్పిరెడ్డి వెలిగొండ రెడ్డి క్లస్టర్ ఇంచార్జి మేకల వెంకట్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పి గోపినాథ్ చౌదరి ఐ టి డి పి మండల అధ్యక్షుడు శ్యాం ప్రతాప్ టిడిపి నాయకులు ఐ టి డి పి మండల ఉపాధ్యక్షులు దాసుదాసు టిడిపి నాయకులు వి జాను ఆరికట్ల వెంకటేశ్వర్ రెడ్డి కుందూరు పెద్ద సత్యనారాయణరెడ్డి కోటపాటి వెంకట్రెడ్డి కంచర్ల కాశయ్య కాలంగి పెద్ద శ్రీనివాసులు ఈర్ల వెంకటయ్య విద్యా కమిటీ చైర్మన్ వెన్న రాజారాంరెడ్డి వెన్న వెంకట్ రెడ్డి పొదిలి మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ గోసు వెంకటేశ్వర్లు ఎంపీడీవో ఓ అన్నమ్మ డిప్యూటీ ఎంపీడీవో జీ రాఘవరావు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు రెవిన్యూ సిబ్బంది మండలంలోని అన్ని గ్రామాలనుండి వచ్చిన అర్జీదారులు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాడి వారి పల్లి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు



## ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షుడిగా.. ఉగ్ర

**శుభాకాంక్షలు అందజేస్తున్న మండలపార్టీ అధ్యక్షులు ఇంద్ర.**

వెలిగండ్ల:
ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షునిగా ఎన్నికయినా
డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ బీరం వెంకటేశ్వర రెడ్డి, మండలపార్టీ టిడిపి అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి,జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గౌదకట్ల హరి కృష్ణ, రావి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ మినీగా కాశయ్య, కొండు విజయ భాస్కర్ రెడ్డి, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు కేసరి రమణారెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు బొబ్బ రమణారెడ్డి, మాజీ తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, ఏరువ చెంచి రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, సోము చౌడారెడ్డి, వెన్న రమణారెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, బొబ్బ భూపాల్ రెడ్డి పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## టీడీపీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**క్రీడాకారులతో కలిసి బ్యాట్ పట్టిన ఎమ్మెల్యే..త్వరలో క్రీడా మైదానానికి స్థలం కేటాయిస్తాం..**

**బోగోలు మండలం, కప్పరాళ్ల తిప్ప గ్రామం -16**

కావలి,


బోగోలు మండలం కప్పరాళ్ల తిప్ప గ్రామంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సహకారంతో నిర్వహించిన టీడీపీ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిప్రారంభించారు.కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రికెటర్లు ఘన స్వాగతం పలికారు. అనంతరం క్రీడాకారులు, పార్టీ నాయకులు, అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి, టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు.ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ప్రతి ఒక్క క్రీడాకారుడి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి, విజయం సాధించాలని ఆల్ ది బెస్ట్ తెలిపారు. క్రీడాకారులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడుతూ మైదానంలో సందడి చేశారు. ఆయనలోని క్రీడాభిమానాన్ని చూసిన యువత ఉత్సాహంగా చప్పట్లతో మద్దతు తెలిపారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ,"ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. క్రీడాకారులు గెలుపోటములను పక్కనపెట్టి, ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రికెట్ ఆడాలి.కష్టపడితేనే విజయం సాధ్యమవుతుంది.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో బోగోలు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తాం. ప్రజలకు,యువతకు ఏ అవసరమొచ్చినా నేను అందుబాటులో ఉంటాను," అని హామీ ఇచ్చారు..అలాగే త్వరలో క్రీడా మైదానానికి సంబంధించి ప్రభుత్వం, అధికారులతో చర్చించి, క్రీడాకారులు సౌకర్యవంతమైన వాతావరణంలో ఆడుకునేందుకు స్థలం కేటాయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభకు ప్రోత్సాహం అందించే దిశగా కీలకంగా నిలిచిందని స్థానికులు



అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో నాగులవరం %గూాజూ% ప్రెసిడెంట్ చిలకపాటి వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి,ఇందుపురు రామ్మోహన్ రెడ్డి, రావి విజయ్, ఐ టి డి పి అధ్యక్షులు గోచిపోతల సంజయ్, సయ్యద్ సుభాని, క్రాంతి కుమార్, మనోహర్, రంజిత్ కుమార్, యేజిఖేల్, బోగిరి ప్రభాకర్, కుంచాల తిరుమలేష్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు

# ఏఎంసి చైర్మన్ గా దళిత మహిళకు అవకాశం

**-త్వరలోనే అధికార ప్రకటన- ఎస్సీల పట్ల మా చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం**

**- 5 రోడ్లకు 11.5 కోట్లు మంజూరు-మాలకొండ ఆలయానికి 433 ఎకరాల సొంత భూములు గుర్తింపు**

**-11 సీట్లు వచ్చినా, వైసీపీలో మార్పేమీ రాలేదు-ప్రభుత్వాన్ని భయపెట్టాలనుకుంటే అది మీ భ్రమ మాత్రమే**

**-సద్విమర్శలను కచ్చితంగా స్వీకరిస్తాం - ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు**



కందుకూరు,
కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మొదటిసారి దళిత మహిళకు అవకాశం కల్పించామని, త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినప్పటికీ వెనక్కి తగ్గకుండా, ఏఎంసి చైర్మన్ పదవిని దళిత మహిళకు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఎస్సీలు రాజకీయంగా ఎదగాలన్న బలమైన కోరిక తనదని, కూటమి ప్రభుత్వానికి వారి పట్ల చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.

**రోడ్ల రిపేర్లకు 11.5 కోట్లు**

కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2 వేల కోట్ల పైచీలుకు నిధులతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లను బాగుచేసే యజ్ఞం జరుగుతోందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు సీసీ రోడ్ల కోసం 40 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. తాజాగా 5 రోడ్ల రిపేర్లకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. పోకూరు నుంచి సింగమనేనిపల్లి, పోట్లూరు నుంచి వీరేపల్లి, గుడ్లూరు నుంచి మొగుళ్ళూరు, జాతీయ రహదారి నుంచి భీమవరం, తెట్టు నుంచి రామాయపట్నం వరకు రోడ్ల మరమ్మతులకు 11.5 కోట్లు మంజూరయ్యాయన్నారు.

**మాలకొండ స్వామికి 433 ఎకరాలు**

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. మాలకొండ ఆలయానికి సంబంధించి ఆ ప్రాంతంలో, 121 సర్వే నెంబర్ లో 433 ఎకరాల భూమి ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. అయితే కొన్ని ఏళ్ల నుంచి అవి ప్రభుత్వ భూములుగా నమోదైన సంగతి ఇటీవలే తెలిసిందన్నారు. ఆ విషయాన్ని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. త్వరలో ఆ భూములు తిరిగి మాలకొండ దేవస్థానానికి అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వివరించారు.

**కందుకూరులో నిరంతర అభివృద్ధి**

రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మునిసిపాలిటీలలో ఒకటిగా కందుకూరుకు గుర్తింపు తీసుకురాగలిగామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సంతోషం వ్యక్తం చేశారు.
మున్సిపాలిటీలో పరిధిలో అభివృద్ధి నిరంతరం జరుగుతుందన్నారు. రోడ్ల వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ సౌకర్యాలతో ప్రజలు కందుకూరును కొత్తకోణంలో చూస్తున్నారని అన్నారు. ఎన్నోఏళ్లుగా ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారు కూడా, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రోడ్లవెడల్పుకు సహకరించడం అభినందనీయమని అన్నారు. ఆక్రమణలను తొలగించడంలో గత పాలకులు ఎందుకు మౌనం వహించారో అందరికీ తెలుసన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన క్రమబద్ధీకరణ జీవోను ఆక్రమణదారులు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కొత్తగా భవనాలు కట్టేటప్పుడు ముందువైపు కొంచెం ఖాళీ స్థలం వదిలేలా చూసుకుంటే పదిమందికి ఉపయోగంగా ఉంటుందన్నారు.

**ఫోన్ లో ఉద్యోగులకు వార్నింగ్**

కందుకూరు పట్టణంలో నాలుగవ తరగతి ఉద్యోగుల ఫ్లాట్ల విషయంలో రిజిస్ట్రేషన్ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని, ఎన్ ఓ సి పేరుతో తిప్పించుకుంటున్నారని కొందరు మీడియా ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెంటనే సబ్ రిజిస్టార్ కు ఫోన్ చేశారు. సదరు కాలనీకి సంబంధించిన లేఅవుట్ మ్యాప్, సబ్ డివిజన్ చేసిన వివరాలను తెప్పించుకుని వెంటనే రిజిస్ట్రేషన్లు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కథలు చెప్పకుండా పనిమీద దృష్టి పెట్టాలని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.

**వైసీపీ బుద్ధి ఎప్పటికి మారుతుందో ?**

అభివృద్ధి విషయంలో సూచనలు, సలహాలు ఇచ్చే హక్కు ప్రతిపక్ష వైసిపి నేతలకు ఉందని వ్యాఖ్యానించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు, వాటిలో సద్విమర్శలను కచ్చితంగా స్వీకరిస్తామని స్పష్టం చేశారు. కానీ ఆ పద్ధతి వైసిపి నేతల్లో కొంచెం కూడా కనిపించడం లేదని విమర్శించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు అప్పగించడం లేదని, పిపిపి విధానం ద్వారా పేదలకు సేవలు మరింత నాణ్యతగా, వేగంగా అందుతాయని ఎమ్మెల్యే వివరించారు. కేంద్రం కూడా ఆ విధానానికి ఆమోదముద్ర వేసిందన్నారు. ఏదో రాద్ధాంతం చేయాలని తప్ప, వైసీపీ నాయకులు సబ్జెక్ట్ పరంగా మాట్లాడడం లేదన్నారు. ప్రజలు కన్నెర్ర చేసి 11 సీట్లు ఇచ్చినా బుద్ధి రాలేదని, ఇకనైనా మారే సూచనలు వారిలో కనిపించడం లేదన్నారు. వారు మాట్లాడే ప్రతి మాట విధ్వంసాన్ని సూచిస్తోందని చెప్పారు. తమ ప్రభుత్వాన్ని ఎవరూ భయపెట్టలేరని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. చివరిగా నియోజకవర్గ ప్రజలకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరి మెట్ల గురునాథం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు.

అక్షర విజేత



# జగన్ కు రిషికొండ పైన ఉన్న శ్రద్ధ మెడికల్ కాలేజీ నిర్మాణంపై ఉందా?..

### - ప్రశ్నించిన రెవిన్యూ మంత్రి సత్య ప్రసాద్..

రేపల్లె.. 25 జగన్ కు అసలు ఋషికొండ పైన ఉన్న శ్రద్ధ మెడికల్ కాలేజ్ నిర్మాణంపై ఉందా?.. అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రిఈ సందర్భంగా అన గాని సత్య ప్రసాద్ సూటిగా జగన్ ను ప్రశ్నించారు ఈ సందర్భంగా

రేపల్లె టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి అనగాని సత్యప్రసాద్

మెడికిల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానంపై వైసీపీ అబద్ధపు ప్రచారం

పీపీపీ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా హర్షించింది

జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో 500 కోట్లు ఖర్చు పెట్టి 5 మెడికల్ కాలేజీలు కూడా కట్టలేకపోయారు

పీపీపీ విధానంలో రెండేళ్లలోనే మెడికల్ కాలేజీల నిర్మాణం

అదనంగా ఉచిత, ఎన్ఆర్ఐ సీట్లు పెరుగుతున్నాయి.

జగన్ విధానంలో అయితే మెడికల్ కాలేజీల నిర్మాణానికి 25 ఏళ్లు పడుతుంది.

కానీ వైసీపీ వంద సంతకాల పేరుతో సిగ్గు లేకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నదని మంత్రి ఆరోపించారు.జగన్ కు అసలు రుషికొండపైన ఉన్న శ్రద్ధ మెడికల్ కాలేజీల నిర్మాణంపై ఉందా? అని మంత్రి తీవ్రంగా విమర్శించారు.

పులివెందులలో కూడా మెడికల్ కాలేజీ నిర్మించలేకపోయిన అసమర్థుడు జగన్ అని మంత్రి విమర్శించారు

రేపల్లె లో 41 మందికి సీఎంఆర్ఎఫ్ కింద రూ.86 లక్షల పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు



కూటమి ప్రభుత్వం వచ్చాక రేపల్లె నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ కింద రూ.10 కోట్ల పంపిణీ చేసినట్లు మంత్రి సత్య ప్రసాద్ తెలిపారు

# ధనుపురం స్పైసీ డాబా దగ్గర రోడ్ ప్రమాదం వ్యక్తి కి గాయాలు





హిరమండలం

హిరమండలం (మండలం) ధనుపురం గ్రామ%శీ% పరిధిలో స్పైసీ డాబా దగ్గర నిన్న రాత్రి 7:00గంటల నుండి 8:00గంటల మధ్య స్కూటీని ఎదురుగా వస్తున్న %ూా39ఖజ% 0844 నెంబర్ గల కొబ్బరికాయలు లోడు %ఐజవీ% వ్యాన్ ఢీకొనడంతో స్కూటీ పై వ్యక్తి గాయాలు అయ్యాయి. గాయపడ్డ వ్యక్తి నౌతల గ్రామానికి చెందిన లోకొండ అప్పన్న 53 సం.. అతనిని స్థానికులు పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డ్యూటీ డాక్టర్లు తలకి, కాలు కి కట్టుకట్టి మెరుగైన వైద్యం కోసం టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చెయ్యడంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్ సహాయం తో టెక్కలి తరలించారు

# ఆదోని జిల్లా సాధనకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలి

### మద్దతు తెలిపిన వీర శైలి.లింగాయత్ మాజి కార్పొరేషన్ చైర్మన్ వై రుద్ర గౌడ్



ఎమ్మిగనూరు స్కూటమి నాయకుల ప్రజలను తప్పుదోవపట్టించవద్దుఎమ్మిగనూరులోనే వైఎస్ఆర్ సర్కిల్లో ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ఏడవ రోజుకు చేరాయి ఈరోజు దీక్షకు మద్దతుగా ఎం పి జె. నాయకులు ఖాదిర్ ఇస్మాయిల్ షాషావలి చాందన్న వసుంధర పరశురాం మహేష్ బాబా అబ్దుల్ రహీం అజీమ్ దీక్షకు కూర్చోవడం జరిగింది ఈ దీక్షకు మద్దతుగా వీరశైవ లింగాయత్ మాజే కార్పొరేషన్ చైర్మన్ రుద్ర గౌడ్అలాగే వైసిపి పార్టీ సమన్వయకర్త రాజీవ్ రెడ్డి అలాగే బిజెపి నాయకులు నందవరం గురురాజా స్వామిసంపూర్ణ మద్దతు తెలిపి ఆదోని జిల్లా అయితే ప్రతి ఒక్కరికి విద్యా వైద్యం వ్యవసాయం మరింత అందుబాటులో వస్తుందని అన్నారు ఆదోని పట్టణం అన్ని నియోజకవర్గాలకు మధ్యలో ఉందని ఎవరు పడితే వారు మా నియోజకవర్గం జిల్లా కావాలి అంటే ఎలా అని వారు ప్రశ్నించారు కూటమి ప్రభుత్వంలో నాయకులు ముందుగా ఒక్క వాటిపై రావాలని వారు బిజెపి నాయకులు ఒకలా టిడిపి పార్టీ నాయకులు ఒకలా జనసేన పార్టీ నాయకులు ఒకలా మాట్లాడి పశ్చిమ ప్రాంత ఐదు నియోజకవర్గాల ప్రజలను గందరగోళానికి గురి చెయ్యొద్దండని అని అన్నారు ఇది కేవలం ప్రజా ఉద్యమాన్ని ప్రజలను తప్పుదోవ పట్టించడమే అని వారు అన్నారు ఇకనైనా కూటమి ప్రభుత్వం స్పందించి ఆదోని జిల్లాను ఏర్పాటు చేయకపోతే వైయస్ వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ మోహన్ రెడ్డితో మాట్లాడి తాము ఆదోని జిల్లాగా ఏర్పాటు చేస్తామని వైసిపి సమన్వయకర్త రాజీవ్ రెడ్డి ఉద్ఘటించారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గణేష్ ఉదయ్ శేఖర్ కృష్ణ అఫ్రిది కాజా రఘు భతకన్నా,బలరాం, బాబులల్,స్వామి దాసు, నగేష్, నల్లన్న, రఫీ,వారి వారి అనుచర వర్గం పాల్గొన్నారు

# పాతపట్నం బ్రిడ్జి స్కూల్లో ఆధార్ డ్రైవ్ సెంటర్ పరిశీలన

పాతపట్నం

పాతపట్నం పట్టణంలోని బ్రిడ్జి స్కూల్లో ఏర్పాటు చేసిన ఆధార్ డ్రైవ్ సెంటర్‌ను గ్రామ సచివాలయల అభివృద్ధి అధికారి బి. కృష్ణారావు మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్‌లో జరుగుతున్న ఆధార్ నమోదు, సవరణ ప్రక్రియలను ఆయన దగ్గరుండి పరిశీలించారు.ఆధార్ నమోదు, అప్డేట్ కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలకు ప్రాధాన్యత ఇచ్చి వేగంగా సేవలు అందించాలని ఆదేశించారు. ఆధార్ సవరణ కోసం అవసరమైన పత్రాల తనిఖీ, బయోమెట్రిక్ ప్రక్రియలు నిబంధనల ప్రకారం నిర్వహించాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఆధార్ డ్రైవ్ ద్వారా ప్రతి అర్హుడికి ఆధార్ సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొంటూ, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత సులభంగా సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆధార్ లేనివారు, లేదా వివరాల సవరణ అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆధార్ సెంటర్ సిబ్బంది, గ్రామ సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు



# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

పాతపట్నం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేసిన కూలీలకు వేతనాలు చెల్లించడంలో ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మరియు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ శ్రమపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది పేద ఉపాధి హామీ వేతనదారులను ఈ ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోవడం లేదన్నారు.

ఉపాధి హామీ కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించడంలో టీడీపీ కూటమి ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోంది. దీనివల్ల పేద కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేతనాలు చెల్లించకుండా ఆలస్యం చేయడం పేద కార్మికుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యాన్ని, నిరంకుశ వైఖరిని స్పష్టం చేస్తోందని అన్నారు. ఉపాధి హామీ వేతనాలు నేరుగా పేద కుటుంబాల జీవనోపాధికి మూలం. ఇవి వారికి నెలాఖరున ఆసరాగా నిలిచే డబ్బులు. వాటిని కూడా చెల్లించకుండా ప్రభుత్వం తాత్సారం చేయడం దురదృష్టకరం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పని దినాలను గణనీయంగా తగ్గించడం వల్ల గ్రామీణ కుటుంబాలు ఆదాయాన్ని కోల్పోయాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 18.63 లక్షల జాబ్ కార్డులను అకారణంగా తొలగించడం వల్ల సుమారు 7.48 లక్షల కుటుంబాలు ప్రభావితమయ్యాయన్నారు. వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పు అన్నారు.పేద కార్మికుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు.




# కో.ఆపరేటివ్ టౌన్ బ్యాంకుల సర్వసభ్య సమావేశం.లో చైర్మన్ ఉరుకుందయ్య.శెట్టి వైస్.చైర్మన్.బండ.నరసప్ప




ఎమ్మిగనూరు డిసెంబర్ 16 రా


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార అర్బన్ బ్యాంకులు క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం తీర్మానాలు.విజయవాడలోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార అర్బన్ బ్యాంకులు మరియు క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ సహకార వ్యతిరేక వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ కీలక తీర్మానాలుప్రవేశపెట్టబడ్డాయి.ప్రపంచవ్యాప్తంగా 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా జరుపుకుంటూ సహకార సంస్థల బలోపేతానికి నిర్దిష్ట చర్యలు చేపడుతున్న ఈ తరుణంలో, వాటి ప్రజాస్వామిక స్వభావాన్ని మార్చే ప్రయత్నాలు చేయడం అత్యంత అన్యాయమని సమావేశం తీవ్రంగా నిరసించింది.2020లో మరియు 2025లో చేసిన రాజ్యాంగ వ్యతిరేక సవరణలను తక్షణమే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సమావేశం డిమాండ్ చేసింది.దేశ ఆర్థిక వ్యవస్థను నియంత్రించే అత్యున్నత సంస్థ అయిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్.బి ఐ ఈ అంశంలో అవసరానికి మించిన అత్యుత్సాహం ప్రదర్శించడం సమంజసం కాదని సమావేశం అభిప్రాయపడింది. బ్యాంకింగ్ నియంత్రణ చట్ట సవరణలకు సంబంధించిన కేసులను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేసిన నేపథ్యంలో, ఆ కోర్టు తుది తీర్పు వచ్చే వరకు వేచి చూడాలని సంబంధిత అధికారులను సమావేశం విజ్ఞప్తి చేసింది.అలా కాకుండా ప్రజాస్వామ్య వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక బ్యాంకింగ్ నియంత్రణ చట్ట సవరణలను అమలు చేయడానికి ప్రయత్నిస్తే, అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకుల పట్ల ప్రజల విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందని సమావేశం హెచ్చరించింది. అలాంటి పరిస్థితి ఏర్పడితే దానికి రిజర్వ్ బ్యాంక్ బాధ్యత వహించాల్సి ఉంటుందని సమావేశం స్పష్టం చేసింది.ఈరోజు జరిగిన ఈ ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో పై తీర్మానాలను ప్రవేశపెట్టగా,ఈసమావేశంలోఎమ్మిగనూరు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్ ప్రతాప్ ఉరుకుంద శెట్టి. వైస్ చైర్మన్ బండ నరసప్ప పాల్గొన్నారు.జారీ చేసిన వారుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార అర్బన్ బ్యాంకులు క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల పి పి పి ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైయస్ఆర్సీపీ కోటి సంతకాల సేకరణ

### - ప్రజా ఉద్యమానికి అన్నీ వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన వస్తుంది బుట్ట రేణుక.

ఎమ్మిగనూరు డిసెంబర్ 16

మెడికల్.లేజీలప్రైవేటుకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగారచ్చబండ కార్యక్రమం నుంచి నియోజకవర్గల నుండి జిల్లా కేంద్రం వరకు కోటీ సంతకాల కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి నియోజకవర్గ కార్యకర్తలకు నాయకులకు,అభిమానులకు ప్రత్యేకంగాఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు, నా అభిమానుల ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తరపున మరియు కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక మరియు సీనియర్ నాయకులు బుట్టా నీలకంఠ తరపున ప్రత్యేకంగా పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ ఉద్యమంలో మీ భాగస్వామ్యం ద్వారా ప్రజా ఆస్తులను ప్రైవేట్‌కు అప్పగించాలన్న కూటమి ప్రభుత్వ కుట్ర బట్టబయలైంద





బుట్టా రేణుకమాజీ పార్లమెంట్ .సభ్యురాలువైస్సార్సీపీ.కర్నూల్.పార్లమెంట్సమన్వయ కర్తర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త